మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 1 సెప్టెంబరు 2024 పేజీలు 8

# భారీ వర్షాలతో తస్మాత్ జాగ్రత్త

## - అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరిక



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రానున్న మరో రెండు రోజులు భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరించారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు చర్యలపై శనివారం ఆమె అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకుండ ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఇండ్ల పై మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు ముందే తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తాం. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరు వెళ్లొద్దు పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దు అని హెచ్చరించారు. ఈత కొట్టేందుకు యువత నదులు, ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దు అని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళరాదు అని, పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలి హెచ్చరించారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు సాధ్యమైనంతవరకు బయటకు రాకుండా ఉండాలి. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్ళరాదు అని, అదేవిధంగా పశువులను అటువైపుగా కాపరులు తీసుకొల్లకండి అని సూచించారు. విద్యుత్ అధికారులు ఈ విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. వర్షం ,గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన, స్తంభాలు పడిపోయినట్లయితే తక్షణమే సరి చేయాలి అని కోరారు. మున్సిపల్ ప్రాంతాలు, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి అని అధికారులను కోరారు. వర్షం వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినట్లయితే తక్షణమే తొలగించాలి అని తెలిపారు. నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వర్షాల కారణంగా చెరువులు, కుంటలు ఎక్కడైనా నిండి తెగిపోయేందుకు, గండి పడేందుకు ఆస్కారం ఉన్నచోట తక్షణమే వాటిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలి. వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముందుగానే సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలి. వర్షాల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలి. ప్రసవానికి సిద్ధంగా ఉండే గర్భిణీ స్త్రీలు ముందు జాగ్రత్తగా దగ్గర్లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరలో ఉండాలి. తాగునీరు కలుషితం కాకుండా మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలి. పైప్లైన్లు లీకేజి అయినట్లయితే వెంటనే అరికట్టాలి. రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలి. వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని, ఫోన్ నెంబర్ 08542241165 ను ఏర్పాటు చేయడం జరిగింది.

# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - పదేళ్ల పాలనలో పాఠశాలలకు మరుగుదొడ్లు కరువు
## - అభివృద్ధి పేరుతో అంతా శిథిలం - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వైద్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత పదేళ్ల క్రితం నూతన మరుగుదొడ్లు నిర్మించిన అవి





నిరుపయోగంగా ఉన్నాయని వాటి వలన విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేదని వారు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయంలో నివేదికలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి

మిగతా 2లో

# నీటమునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే చిట్టెంపర్ణికరెడ్డి

## - వర్షాలనేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట,కోయిల కొండ మండలాల్లోఎమ్మెల్యే పర్ణికరెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించారు నారాయణపేట మండల పరిధిలోని అమ్మిరెడ్డి పల్లి గ్రామ శివారులోని యతన్ కుంటకు గండిపడటంతో పాటు కాల్వ పూడిక పోవడంతో పంటపొలాల్లోకి నీరు చేరిన విషయం తెలుసుకొని అక్కడే ఉన్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. రైతుల పంటపొలాలనుపరిశీలించారు.యుద్ధప్రతిపదికన కుంటకు పడిన గండిని పూడ్చివేయాలని అదేవిధంగా పూర్తి స్థాయిలో శాశ్వత మారమ్మత్తు పనులు చేపట్టాలని అక్కడే ఫోన్ ద్వారా నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు అదేవిధంగా కోటకొండ, నెమ్ముల పల్లి, గ్రామాల చెరువులులను పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పాడుబడిన ఇండ్ల మధ్యన మరియు మట్టిమిద్దెలు ఉన్న ఇంట్లో నివసిస్తున్న వారికి గుర్తించి వెంటనే ఖాళీ చేయించాలని, ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ప్రమాద బారిన పడకుండా,వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి సహాయక చర్యలు అందించడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డి, రాజిరెడ్డి, వెంకు గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధికారులను ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసులు, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు



మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరు సమాజంలో సమాన హక్కులతో జీవించాలనే స్ఫూర్తి కలిగించిందని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు జరగకుండా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, అన్నారు. భూ సమస్యలపై పై ప్రత్యేక దృష్టి సారించి జవాబుదారితనంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వచ్చిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్ పక్కాగా నమోదు చేయాలని ,తప్పు కేసులు ఉంటే, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని, మరియు కేసులు కచ్చితమైన ఆధారాలతో ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కోర్టు పరిధికి తీసుకెళ్లి, తగు విధంగా రెప్రజెంట్ చేసి దానికి అనుగుణంగా విచారణ జరిపేలా చూడాలని, తద్వారా వేగవంతమైన న్యాయం జరుగుతుందని అన్నారు.పరిహార విషయంలో బాధితులకు పూర్తి సహకారం అందించాలని, పరిహారం అందించిన తర్వాత కూడా బాధితుడు దానిని సద్వినియోగం చేసుకుంటున్నాడా లేదా అనే విషయాన్ని అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. డి.వి.ఎం.సి కమిటీ సభ్యులు హాజరుకాని వారిపై అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. సివిల్ రైట్స్ డే రోజున డి.వి.ఎం.సి కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో ప్రజలను సమావేశ పరిచి, అధికారులతో సమన్వయము అయ్యి ఎస్సి.ఎస్టి అట్రాసిటీల పై వివరణలను ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ప్రకారం పౌరులకు సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 118 పెండింగ్ కేసులు ఉన్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించడానికి సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అధికారులు ప్రతి కేసును చట్టపరంగా సమర్థవంతంగా ప్రతినిధ్యం వహించి, కోర్టులో జడ్జి ముందుకు కేసులను తీసుకెళ్లాలని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి నెల టార్గెట్ లు నిర్దేశించుకోవాలని, వాటిని నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్‌కు ఎఫ్.ఐ.ఆర్ నమోదు విషయంలో మరింత చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, తప్పుడు కేసులను ఎప్పటికీ ప్రోత్సహించకూడదని, నిజాయితీగా న్యాయం చేయాలని, భూ సమస్యలకు సంబంధించి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. బడ్జెట్ కేటాయింపులు మరియు కాంపెన్సేషన్

మిగతా 2లో

## విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించి నాణ్యవంతైన ఆహారాన్ని విద్యార్థులకు కందించాలనీ వారికి సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పౌష్టికంగా వడ్డించాలని, క్రమం తప్పకుండా మెనూ పాటించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కేసుల విషయంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అనుసరిస్తామని, వచ్చిన ప్రతి పిటిషన్‌ను రిజిస్టర్ చేయడం జరుగుతుందని, ఆన్లైన్‌లో కూడా పిటిషన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే, పోలీస్ యంత్రాంగం ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమర్థవంతమైన న్యాయం అందిస్తామన్నారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరిస్తామని, ప్రజలకు ప్రభుత్వం తరపున అందరికీ తోడుగా ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్ చందర్, డిఎస్పి సత్యనారాయణ, ఇన్చార్జి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ సరోజమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుజితా, ఏపీపీ స్పెషల్ పీసీఆర్ కోర్ట్ విజురేఖ, ఈడీఎస్సీ రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఎ.డి.ఎ సక్రియ నాయక్, సి సెక్షన్ సుపెర్డిదేంట్ నరేష్, డివిఎంసి మెంబర్స్ పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర లో భారీ వర్షాలు కూరవడంతో రోజురోజుకు కోయిల్ సాగర్ ప్రాజెక్టులో భారీ ఎత్తున నిరు వొచ్చి చేరుతుంది. శుక్రవారం అర్ధరాత్రి నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నేడు శనివారం నాడు కోయిల్ సాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 26.2 ఫీట్లకు నీటి నిలువ చేరింది. భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకు పెరిగే విధంగా ఉందని ప్రాజెక్టు. అధికారులు తెలుపుతున్నారు. స్థానిక దేవరకద్ర మల్లెల పాపయ కుంటలో భారీ ఎత్తున చేపలు యువకులకు దొరుకుతున్నాయి.

## వైభవంగా పాతర్ గడ్డ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు



**కోస్గి మేజర్ న్యూస్:** శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా కోస్గి పట్టణ సమీపంలో కొలువై ఉన్న పాతరగడ్డ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు కన్నుల పండుగ కొనసాగాయి. ఆలయం ప్రధాన అర్చకులు రాజు శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలు, చందూరం కార్యక్రమాలు నిర్వహించారు. కోస్గి పట్టణంతోపాటు సమీప గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం ఎడ్లబండ్లతో ఆలయ ప్రదక్షిణ తో పాటు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో స్వామిని దర్శించుకున్నారు. జతర ఉత్సవాలలో పట్టణానికి చెందిన యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## వాగులో కొట్టుకుపోతున్న వారిని కాపాడిన బండగొండ గ్రామ యువకులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** పేట మండలం బండగొండ గ్రామంలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. శనివారం ఉదయం అడవిలో తమ పశువుల కు మేత వేయడానికి వెళ్లి తిరిగి వచ్చే సమయం లో బండగొండ వాగులో నీటి ఉద్రిక్తత పెరగడం ఇద్దరు యువకులు వాగులో చిక్కుకొని కొట్టుకుపోతున్న దృశ్యాన్ని అక్కడి గ్రామంలోని యువకులు చూసి ఆ ఇద్దరూ యువకులు కాపాడినారు. బండ కొండ గ్రామ యువకులు ఇలాంటి సంఘటన లు ప్రతి వర్షాకాలం లో ఎదుర్కొంటున్నట్లు యువకులు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి మా గ్రామానికి వాగు పైన కల్వర్టు నిర్మించాలని చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలన్న వాగు ఒకసారి వచ్చిందంటే కనీసం మూడు రోజులపాటు కొనసాగుతుందని అత్యవసర పరిస్థితుల్లో వాహనాల రాకపోకలు కూడా అగిపోతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్కిల్ డెవలప్మెంట్ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రభుత్వ ఆర్.ఐ.టీ.ఐ లో నూతనంగా నిర్మిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనానికి భూమిపూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణఅనంతరం ఆయన మాట్లాడుతూ. ఐటిఐలకు అధునాతన హంగులు తెలంగాణ రాష్ట్రంలోని ఐటిఐ కళాశాల ఆధునీకరణలో భాగంగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి) లను ప్రవేశ పెడుతున్నారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ టిటిఎల్ సహకారంతో ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన భవనాలను ఒక్కొక్క దానికి రూపాయలు 4.5 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుండగా, టీటీఎల్ వారు సుమారు రూపాయలు 35 కోట్లతో శిక్షణకు అవసరమైన బోధన మరియు శిక్షణ నిచ్చే ఇన్స్ట్రక్టర్ల తో పాటు పలు సదుపాయాలను సమకూరుస్తున్నది. ఇప్పటికే ఆయా కళాశాలల ఆవరణలో కొత్త భవనాల నిర్మానాన్ని చేపడుతున్నారు. ఏ టి సి కోర్సులకు సంబంధించిన శిక్షణ ఇచ్చే సిబ్బందిని టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారు నియమించారు. ఏటీసీలలో ఆరు కొత్త కోర్సులను ప్రవేశపెట్టుచున్నారు. మూడు కోర్సులు సంవత్సర కాలవ్యవధి మరియు మూడు కోర్సులు రెండు సంవత్సరాలు కాలవ్యవధిగా నిర్ణయించారు. ఇందులో 1. మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్.2. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్3. ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్4. బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్5. అడ్వాన్స్డ్ సి ఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్. 6. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ లాంటి వాటిని తయారు చేస్తారని. అలాగే నల్లమల ప్రాంతంలో ఆయుర్వేదిక్ రీసర్చ్ సెంటర్ ను అతి త్వరలో ప్రారంభిస్తామని.

# ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకోని ప్రభుత్వం

### - సెప్టెంబర్ రెండున డిఎంహెచ్ఓ ముట్టడిని విజయవంతం చేయాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి



**చారకొండ మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం అని వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. జిల్లాలో ప్రజలకు విష జ్వరాలు మలేరియా, టైఫాయిడ్, డెంగి వచ్చి గ్రామాలలో సామాన్య ప్రజలు మంచాన పడి అల్లాడుతున్న పాలక ప్రభుత్వం సరైన వైద్యం అందించలేకపోయింది సామాన్య ప్రజల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందక మందులు అందుబాటులో లేక ప్రజలంతా ప్రైవేట్ దవఖానాలకు క్యులైన్ కడుతున్నారని అన్నారు. విష జ్వరాలతో బాధపడుతున్న పేషెంట్లు ప్రైవేటు దావకానలకు వెళ్లడం వలన టెస్టుల పేరుతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర కారణాలతో సామాన్య ప్రజల వద్ద వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజ వైద్యంపై నిర్లక్ష్యం చేస్తూ గ్రామాలలో విష జ్వరాలతో బాధపడుతున్న సామాన్య ప్రజలకు వైద్యం అందించలేక మందులు అందుబాటులో లేక ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది తప్ప పట్టించుకునే పరిస్థితిలేదని అన్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి, ప్రభుత్వ దవకానాలో మందుల కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ టీంను ఏర్పాటు చేయాలని, గిరిజన తండాలలో బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలలో, గ్రామపంచాయతీ వార్డులలో విష జ్వరాల నివారణకై మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న ఆస్పత్రులలో టెస్టులను చేసి తగిన మందులు ఇవ్వాలని అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేసే విధంగా ప్రభుత్వం కృషిచేసి మెరుగైన వైద్యం అందజేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 న నాగర్ కర్నూల్ జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి కోరారు.

# వరదకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలి

### - జిల్లా వ్యవసాయ అధికారికి భారతీయ కిసాన్ సంఘ్ వినతి అందజేత



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా నందు అత్యధిక వర్షపాతం నమోదైన సందర్భంగా ఈ ప్రాంతంలో వేసిన పంటలు వారం రోజులు నిరంతరంగా నీటమునిగి కుళ్లిపోయే దశ ఏర్పడుతున్న సందర్భంగా రైతుకు అధిక నష్టం చేకూరే అవకాశం ఉందని అలాగే జూన్ జూలై నెలలో విత్తుకున్న కంది పెసర మినుము పత్తి పంటలు కూరగాయలు మొత్తం నష్టం జరిగిన సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని , ఆరుగాలం శ్రమించి పంట వేసిన తర్వాత విత్తు విత్తిన రోజు నుండి ప్రతి వారం వర్షం వచ్చిన సందర్భంగా మొక్కలు ఎదగక, పెరుగాక దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొని కలుపులు తీయించి పూత దశకు వచ్చే సమయంలో వర్షాలు పడటం వల్ల అన్ని పంటలు కృంగిపోవడం జరిగింది. ఎంతో మంది రైతులు ఒక ఎకరాకు కలుపులు తీయడానికే వేయిల రూపాయలు ఖర్చు పెట్టుకోవడం జరిగినది. విత్తనము దునడానికి ఇతర సాగు ఖర్చులు పెరగడం తో ప్రస్తుతం రైతులు ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడిందని అందుకు ప్రభుత్వము అన్ని పంటలకు పంటల బీమా తామే ఖర్చు పెట్టి బీమా సౌకర్యం కల్పిస్తాని చెప్పి ఇన్ని రోజులైనా ఒక్క రైతు సమాచారం కూడా తీసుకోలేకపోవడం బాధనిపిస్తుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగినది కాబట్టి ఈ నారాయణపేట జిల్లా ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి వరదకు నష్టమైన సందర్భంగా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని అదేవిధంగా రైతు భరోసాని కూడా వెంటనే చెల్లించినట్లయితే రైతుకు ఆర్థిక ఇబ్బందులను కొద్దిగా మేలు చేకూరే అవకాశం ఉందని జిల్లాకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం జిల్లా వ్యవసాయ అధికారి ఏవో అజయ్ రెడ్డి కి బికెఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి మండల ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ పైడిమారి అధ్యక్షుడు నరసింహారెడ్డి పట్టణ కార్యదర్శి తంగు విశ్వనాథ్ రెడ్డి బి.రాము నర్సింలు ఎన్.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ .2 లక్షల రుణాలపై అధికారుల సర్వే



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మండల పరిధిలోని మేడికొండ గ్రామంలో మండల వ్యవసాయ అధికారులు శనివారం రోజు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల లోపు రుణం ఉండి రేషన్ కార్డు లేని కారణంగా రుణం మాఫీ కాని రైతుల ఇంటి వద్దనే వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేస్తూ రుణమాఫీ కానీ రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారులు ఏవో జనార్ధన్ ,మేడికొండ వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడికొండ గ్రామ రైతులు తదితరులున్నారు.

## కోతులకు అరటి పండ్లు పంచిన ఎమ్మెల్యే శ్రీహరి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు. శనివారం ఆత్మకూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను ముగించుకుని మాగనూర్‌మండలం పర్యటనకు బయలుదేరిన ఎమ్మెల్యే శ్రీహరి కారులో వెళ్తున్న సమయం లో కోతులను చూసి కారు ఆపారు. గుంపులు గుంపులుగా కోతులు ఉండటం చూసిన ఎమ్మెల్యే కారులో నుంచి దిగి స్వయంగా అరటి పండ్లు అందించారు. గుంపులుగా వచ్చిన కోతులకు తన భద్రతా సిబ్బంది, ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, రఘు గౌడ్ లతో కలిసి అరటి పండ్లను అందజేశారు. అంతకు ముందు అమరచింత మండలం సింగంపేట గ్రామంలోని బాట ఆంజనేయ స్వామి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హిందువులపై జరిగిన హింస మరణకాండలకు అల్లంపూర్ బంద్



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ పట్టణంలో అలంపూర్ హిందూ సంఘం బంగ్లాదేశ్ మరియు పశ్చిమబెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింస, మరణకాండ, అత్యాచారాలకు, నిరసనగా శాంతియుతంగా అల్లంపూర్ పట్టణం బంద్ నిర్వహించడం జరిగింది. ఇందులో వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు హిందూ సంఘాలు పాల్గొన్నాయి . బిజెపి నాయకులు రాజగోపాల్, గొంగోల్ల ఈశ్వరయ్య, నాగమద్దిలేటి, రంగస్వామి, చిలుకూరి రమేష్ గుప్తా, %జు% రవికుమార్, బంగారు లక్ష్మణ్, సుధాకర్, సురేష్ యాదవ్, జగన్మోహన్, శరత్ బాబు, రాముడు, లక్ష్మణ్, ఫర్టిలైజర్ శేషన్న, దుబ్బ వెంకటేశ్వర్లు, మహేందర్, రాజేష్, ప్రవీణ్, రామాంజి, శేఖర్ నాయుడు, పర్ష హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** వానలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగీ, ఇతర విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ సూచించారు. శనివారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వానలు కురుస్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన ఆహారం తినాలని, వేడి చల్లార్చిన నీళ్లు తాగాలని సూచించారు. వైద్య అధికారులు సమన్వయంతో దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఫాగింగ్ నిరంతరం కొనసాగిస్తున్నామని, అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఈ సందర్భంగా తెలిపారు.

## హాస్టళ్లలో పరిసరాలలో పరిశుభ్రతపై దృష్టి సారించాలి



**కోస్గి మేజర్ న్యూస్:** సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమయిన భోజనాలు అందించాలని కోస్గి పురపాలక సంఘం కమిషనర్ శశిధర్ వార్డెన్లకు సూచించారు. శనివారం పట్టణంలోని హాస్టళ్లలో ఆయన లక్ష్మికి%జీ% తనిఖిలలో వంటశాలలు, టాయిలెట్స్, శానిటేషన్, బెడ్ రూమ్స్, ఫుడ్ మెనూ తనిఖి నిర్వహించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని,అందుకు సమయపాలన ను కూడా పాటించాలని తెలిపారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు భోజనం తరువాత ప్లేట్స్ శుభ్రంగా కడగలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళలో బోజనాలకు ముందు చేతులు శుభ్రపరుచుకోవలని సూచించారు. హాస్టళ్లలో పరిసరాల పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# సభ్యత్వాలను రికార్డు స్థాయిలో నమోదు చేయాలి

### - బిజెపి పట్టణ కో కన్వీనర్ కంపాటి భగత్ రెడ్డి



**ఐజ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలను రికార్డు స్థాయిలో ప్రతి ఒక కార్యకర్త నమోదు చేయాలని ఓబిసి జిల్లా మోర్చా అధ్యక్షులు దేవదాసు నాయుడు అన్నారు. శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఐజా పట్టణ కోకన్వీనర్ కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 2వ తేదీన సభ్యత్వ నమోదు కార్యశాలను ప్రారంభించనున్నారు. భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు, బూతు స్థాయి నాయకులు అందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చెయ్యాలని అన్నారు. అలాగే రానున్న ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ ఎక్కువ సీట్లను గెలవడానికి ప్రజలతో సంబంధాలను పెంచుకోవాలని సూచించారు. ఈ సభ్యత్వ నమోదుకై 8800002024 నంబర్కు మిస్డ్ కాల్ ఇచ్చి, దాని తర్వాత వచ్చిన లింకును వారి యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో, ముందంజలో ఉంటూ ప్రతి బూత్ నుంచి 200కు పైగా సభ్యత్వాలను చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాటా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### - సప్తాహ పూజలు చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రావణమాస ఆఖరు శనివారం సందర్భంగా అమరచింత మండల పరిధిలోని సింగంపేట లో వెలసిన బాట ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసం లో ఆ గ్రామ ప్రజలు బాట ఆంజనేయ స్వామి ఆలయంలో భజనలు, కీర్తనలు, ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆలయానికి సందర్శించి ప్రత్యేక సప్తాహ పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆంజనేయులు, నారాయణ, వెంకట నర్సింగరావు, కే. రాజు, చిన్న ఆంజనేయులు తదితరులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సింగంపేట క్రాస్ రోడ్డు నుంచి బాట ఆంజనేయస్వామి మీదుగా మూలమల్ల మలుపు రోడ్డు వరకు బీటీ రోడ్డు మంజూరయ్యిందని వాకిటి శ్రీహరి తెలిపారు. త్వరలోనే బీటి రోడ్డు పనులను ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయంలో సప్తాహ పూజల సందర్భంగా గ్రామానికి చెందిన నరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సప్తహ పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, రాకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం



**కల్వకుర్తి మెజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు సెప్టెంబర్ 2న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ నీరు కంటి రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ యన్నం శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో భాగం కావాలన్నారు, ప్రతి బూతులో ప్రతి ఇంటికి వెళ్లి 200 మంది సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు, అదేవిధంగా ఇటీవల కల్వకుర్తి పట్టణం నుండి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చందు ముదిరాజు ను బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ల శేఖర్ రెడ్డి, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవి గౌడ్, బిజెపి నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, పెద్దారి విజయ్, నరేష్ గౌడ్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ కాలనీలో

# ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

### - తక్షణమే సమస్య పరిష్కరించాలి

### - డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కు నీరు నీళ్లలోకి చేరుతుంది రోడ్లు మొత్తం జలమయ్యాయని మురుగునీటి సంపులు నిండి దుర్వాసనవెద జల్లుతుందని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వర్షపు నీటిని వేరే మార్గం మళ్లించే ప్రయత్నం చేయాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు వీధిలైట్లు,డ్రైనేజీ సిస్టం, అంతర్గత రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని,చెత్త సేకరణ కరువైందన్నారు. వర్షం వచ్చినప్పుడు జలమయం కావడమే కాకుండా ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని అన్నారు గుట్టపై నుండి వచ్చే నీళ్లు మొత్తం ప్రజలు నివాసముండే రోడ్లమీదకి వచ్చి డ్రైనేజ్ నిండి వర్షపు నీళ్లు రడ్రైనేజి నీళ్లు రెండు కలిపి ప్రజల ఇండ్లలోకి వస్తున్నాయన్నారు. రోడ్డు వ్యవస్థ కూడా సరిగ్గా లేదన్నారు రైల్వే బీచ్ కింద వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులను అడిగితే మాపరిది లోకి రాదని గ్రామపంచాయతీఅధికారులను అడిగితే మా పరిధిలోకి రాదని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే ఈ సమస్య పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని లేదంటే ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో హెూటల్ యాదయ్య మహమూద్,అక్రమ్, సుప్రజ, అరుణ, రాజేశ్వరి,శకుంతల, ఫాతిమ,నిజాం,లక్ష్మమ్మ, మంజుల, శివకుమార్,నవిత పాల్గొన్నారు.

**IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM DISTRICT JUDGE : MAHABUBNAGAR**
IA No: of 2024
In
O.P No. 231 of 2022
Between:
Koli Mahadevi ...Petitioner
And
Ramchandar and other ...Respondent.

**NOTICE**

To,
Vadde Mahipal S/o Mareppa, Aged: Major, Owner of Tractor bearing no TS 32 F 5529, R/o H No: 1-14, Piddempally, Damaragidda Mandal, Narayanpet
... Respondent No. 2

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 20/09/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 20/09/2024 at 10.30 AM the petition will be decided ex-party.
"By the order of the Court"
**G KARTHIK** B.Tech.,LL.B,
Advocate, H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar

సూర్య www.suryaa.com
ఆదివారం
1 సెప్టెంబరు 2024

## వసతి గృహానికి ప్రహారిని నిర్మించాలి

### - బీఎస్పీ మండల అధ్యక్షుడు బీ.గోవిందు



**ఐజ మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని బాలుర వసతి గృహానికి ప్రహరిని నిర్మించాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బి. గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేష్ డిమాండ్ చేశారు. శనివారం వారు మల్దకల్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వసతి ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగాయన్నారు. ఈ పిచ్చి మొక్కల మధ్యలోనే వర్షపు నీరు నిలువ ఉంటుందని ఆరోపించారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు వర్షపు నీటి నుండి పిచ్చి మొక్కల నుండి వచ్చే విష సర్పాల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు. అదేవిధంగా డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వసతిగృహాలలోని గదులలోకి ప్రవేశించి విద్యార్థులను కుట్టడం ద్వారా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థుల విద్య, రక్షణ, ఆరోగ్యాల దృష్ట్యా వసతి గృహాలలో ఉన్న సమస్యలను తక్షణమే అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పాలెం వెంకన్న ఆలయంలో ఘనంగా వ్రతాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారము నాడు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజచార్యులు తెలిపారు. సత్యనారాయణ స్వామి వ్రతము చేస్తే సూక్ష్మంలో మోక్షమార్గం పొందవచ్చని, సర్వ అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు.వేద మూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య వ్రతాలు నిర్వహించారని తెలిపారు. మహిళా భక్తులచే సామూహికంగా కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్ రంగారావు మాట్లాడుతూ ప్రతి శనివారం భక్తులకు బాలాజీ అన్న ప్రసాద ట్రస్ట్ వారిచే ఉచిత అన్న ప్రసాద వసతిని కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొరవి జయంత్ కుమార్,చక్రపాణి, అరవిందు,ఆలయసిబ్బంది,ఆర్.శివ కుమార్, బాబయ్య వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**పదర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామం లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారం నాడు పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులందరినీ పరీక్షించారు, ఇందులో ఆరు మందికి అనారోగ్య ల క్షణాలు ఉండగా వారికి అవసరమైన మందులను పంపించేశారు, ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్నందున అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన సూచించారు, అదేవిధంగా వంట రూములను, బాత్రూమ్ లను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు, దీంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనం అందించాలని వర్కలకు సూచించారు, ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు మల్లయ్య, మురళీధర్ రావు, మాధవాచారి, కృష్ణ, బిచ్చులు, ఆశ వర్కలరు భాగ్యమ్మ, అనిత, రాములమ్మ, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమ కారుల కమిటీ సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** నేడు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గరలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరగనున్న ఈసమావేశానికి ఉమ్మడి జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, ఆశయాలు, ఇతర సమస్యలపై చర్చించనున్నామని, అనంతరం ఉమ్మడి మహా బూబ్ నగర్ జిల్లా నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నామని ప్రకటనలో పేర్కొన్నారు.

# గత పాలకుల హయాంలోనే అవినీతి అక్రమాలు

- ఆశ్రమ పాఠశాలకు భూమి ఇచ్చిండ్రు - నక్ష బాటను కబ్జా చేసింది మాజీ ఎమ్మెల్యే కిష్టా రెడ్డి కాదా
- రోడ్డును కబ్జా చేసి వైఆర్ఆర్ కాంప్లెక్స్ నిర్మించలేదా - కుటుంబ స్వలాభం కోసం హత్య రాజకీయాలు ప్రోత్సహించడం నిజం కాదా
- మార్కెట్ యార్డులో చేసిన అవకతవకలు రైతులకు తెలియవా - ప్రెస్ మీట్లు పెట్టి గొప్పలు చెప్పుకోవడం కాదు
- దొంగలు ఎవరో ప్రజలకు తెలుసు - కాంగ్రెస్ నేత, సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గత పాలకుల హయాంలోనే అంతులేని అవినీతి అక్రమాలు జరిగిన విషయం ప్రజలకు తెలుసని ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నేత, వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ విమర్శించారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత గురువారం బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు హ్యాస్యాస్పదంగా ఉందన్నారు, దొంగలు దొంగలు కలిసి ఊర్లను పంచుకున్నట్టుగా, దొంగలము కాదు అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలకు దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి గతంలో తన స్థలాన్ని దానమిచ్చాడు, ఆ పొలంను దాటుకొని ఇతర పొలాలకు వెళ్లే నక్ష బాటను కబ్జా చేయడం నిజం కాదని ప్రశ్నించారు, ఆ పొలాలకు వెళ్లే రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మున్సిపల్ చైర్మన్ ఆర్ అండ్ బి రోడ్డును కబ్జా చేసి వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ ను నిర్మించలేదా అని ప్రశ్నించారు, అక్రమంగా నిర్మించారని ఎవరైనా అడిగితే గేటు బందు చేశాము, నిబంధనలు పాటిస్తున్నాము అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు, మున్సిపల్ చైర్మన్ నే ఇలాంటి అవకతవకలకు పాల్పడడం ప్రజలు గమనిస్తున్నారన్నారు, శాంతభాయ్ క%శీ%పౌండ్ నీ ఎవరి కబ్జా లో ఉందో మున్సిపల్ ప్రజలందరికీ తెలుసన్నారు, సొంత కుటుంబ సభ్యుల భూమినే కబ్జా చేసి, వారి పై రౌడి మూకలను పంపించిన గొప్ప గణుడు ఆయన నీతి, నిజాయితీ గురుంచి మాట్లాడుతాడా అని పేర్కొన్నారు, కుటుంబ రాజకీయాల కోసం హత్య రాజకీయాలను ప్రోత్సహించలేదా ప్రశ్నించారు, గిరిజన బిడ్డ హత్య, బీసీ బిడ్డను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపణ చేయడం ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కు నయీం తో పరిచయం లేదా, అతను నయీంతో మాట్లాడిన విషయాలు నేను బహిర్గతం చేయమంటే చేస్తా అన్నారు, అతను నయీం కేసు నుండి బయట పడేందుకు నా లాంటి వాళ్ళు బల్లె, జైళ్లకు పోయారు తప్ప, అసలు నయీం మనిషి మాజీ ఎమ్మెల్యే కాదని అతన్ని చెప్పమనాలన్నారు, నేను నయీం మనిషిని కాదని భగవద్గీత మీద ప్రమాణం చేసేందుకు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని, ఆ మాజీ ఎమ్మెల్యే సిద్ధమా అని సవాల్ విసిరారు, 2004 నుండి నేను ప్రజాక్షేత్రంలో ఉండి, ఎంపీటీసీ, నా తల్లి జెడ్పీటీసీ, మా ఊరి సర్పంచ్ గా, ప్రస్తుతం నేను వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ గా పనిచేసిన మా కుటుంబానికి, నాకు అర్హత లేదనటం సిగ్గుచేటన్నారు, ప్రజాక్షేత్రంలో ఎప్పుడు దొంగచాటుగా, ప్రజా సమస్యలు పరిష్కరించలేదన్నారు, మీ అర్హత ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రెస్ మీట్ లో మాట్లాడిన నాయకులు వ్యవసాయ మార్కెట్లో గతంలో చేసిన కందులు, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడిన విషయం రైతులకు తెలుసన్నారు, మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో అక్రమాలకు పాల్పడడం నిజం కాదా అని ప్రశ్నించారు, ఆ వెంచర్లలో ఎన్ని ముడుపులు తీసుకున్నారో ప్రజలకు తెలుసన్నారు, ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో ప్రజలు గమనిస్తున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు, ఈ సమావేశంలో యువ నాయకులు సంతు యాదవ్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి విచారణ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి రాజేష్ బాబు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి విచారణ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు హాల్లో జిల్లాలో పెండింగ్ క్రిమినల్ కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులు, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. డిస్టిక్ జడ్జ్ డి రాజేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కేసులు పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. తక్కువ సమయంతో కూడిన డేట్ లు ఇచ్చి కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు హై కోర్టులో బెంచీ మీద రోజూ 30 కేసులను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటిసారి నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 2000 కేసులు పరిష్కారం అయ్యాయని, కానీ గత జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధికారులు, న్యాయమూర్తుల సమిష్టి కృషితో 16 వేల కేసులను పరిష్కరించడం జరిగిందని, సెప్టెంబర్ 28న చేపట్టనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా 17వేల కేసుల పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా పిటీ కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులవారీగా పరిష్కారానికి విచారణ అధికారులు తమ బాధ్యతగా విచారణ సమయంలో హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ పి మౌనిక, మొదటి జూనియర్ జడ్జ్ కే మమతారెడ్డి, రెండవ జూనియర్ జడ్జ్ కుమారి శ్రీనిధి, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎక్సైజ్ పోలీస్ శాఖల సిఐలు ఎస్సైలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం -సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని సత్కరించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ గా 40 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ పొందిన వనపర్తి జిల్లా సిసిఎస్ ఎస్ఐ మీస్బుద్దిన్, వనపర్తి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ జానకి రాములులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబాన్ని, వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ సేవలు అందించడం గొప్ప విషయం అని, అందుకు ఆయన వెనుకుండి నడిపించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత శాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను కూడ త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ , వనపర్తి డిఎస్పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని నాయక్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, పదవీ విరమణ పొందుతున్న ఎస్సై , హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితా సంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది. 2023 సంవత్సరానికిగాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటికి అందజేయనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ కాళోజీహాల్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొంటారని, అలాగే పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చందు ముదిరాజ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన చందు ముదిరాజ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ నాయకులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గ ప్రసాద్, ఎన్నం శేఖర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నరేండ్ల శేఖర్ రెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, పాలకుర్ల రవి గౌడ్, గంగాధర్, పెద్దారి విజయ్, నరేష్ గౌడ్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరాంజనేయ జల్డి బిందె



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారం కృష్ణానది నుంచి కాలినడకగా జల్డి బిందెతో నీటిని తీసుకొచ్చి స్వామివారి పురోహితుల వేదమంత్రాల మధ్య జలాభిషేకం మహా పంచామృతాభిషేకం. మహా మంగళహారతి నైవేద్యం సమర్పిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి తంబల్ నాగప్ప , మాజీ సర్పంచు తిమ్మప్ప, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అంజమ్మ శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సత్కారం



**పాలమూరు మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఏఎస్ఐ రంగయ్య, కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ, జూనియర్ అసిస్టంట్‌లను జిల్లా ఎస్పీ శనివారం తన కార్యాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్ రమణా రెడ్డి, శ్రీనివాసులు, శ్రీమతి రుక్మిణి బాయి పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**లింగాల, మేజర్‌న్యూస్:** ఎడతెరిపి లేకుండా శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. చెరువులు జలకళను సంతరించు కున్నాయి. పలు ప్రాంతాల్లో వరద ఉధృతికి రహదారులు తెగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ముసురేయడంతో ప్రజలు ఇళ్లకే పరిమిత మయ్యారు. లింగాల నుండి చెన్నంపల్లికి వెళ్లే మార్గంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో చెన్నంపల్లి, పద్మన్న పల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోయాయి. దారారం గ్రామంలో కాంపౌండ్ వాల్ నేలమట్టమయింది. అంబటిపల్లి గ్రామంలోని ఎస్సీ కొత్త గేరిలో నివాసముంటున్న మొలకల శివ లీల మట్టిమిద్దె కూలిపోవడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయు లైనారు. మట్టిమిద్దె కూడుతుందని కుటుంబ సభ్యులు ముందే గ్రహించి బయటకు రావడంతో పెద్ద ప్రమాదము తప్పింది. భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ తబితా రాణి తెలిపారు తెలిపారు. ప్రజలకు ,రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నచో హెల్ప్ లైన్ నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. 9951128432 కు గానీ 9948056530 కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.



















**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గం లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి. నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి చంద్ర వాగు ఉధృతంగా ప్రవహించడంతో అచ్చంపేట సమీపంలోని చౌటపల్లి బాణాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు అధికారులు బాణాల, బిల్లకల్లు, వెంకటగిరి, తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులు ప్రజలు చౌటపల్లి మీదుగా వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నారు. ప్రధాన రహదారి అయిన కొండనాగులకు వెళ్లే రహదారికొండ వెళ్లాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచిస్తున్నారు.

**పొంగిపొర్లుతున్న సింగారం వాగు**

**నారాయణపేట మేజర్ న్యూస్:** అల్పపీడన ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నారాయణపేట మండలం, సింగారం వాగు పొంగిపొర్లుతుంది. దీంతో పాటు శ్యాసన్ పల్లి గ్రామ శివారులోని చిన్నోని చెరువు అలుగు నీరు తోడు కావడంతో నీటి ప్రవాహం పెరిగింది. ఈనెల 20 తేదీన వర్షకాల సీజన్లో మొదటిసారిగా వాగు ప్రవహించగా మళ్లీ శనివారం వాగు పరవళ్లు తొక్కింది. వాగును చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి కనబరుస్తున్నారు. విడియోలు, ఫోటోలను తమ తమ సెల్ ఫోన్ లో బందించారు. పంట పొలాలకు వెళ్లే రైతుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగు దాటేందుకు సాహసలు వద్దని సంబందిత అధికారులు తెలిపారు.

**దేవరకద్రలో భారీ వర్షం పొంగి పొర్లుతున్న ఊక చెట్టు వాగు**

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్రలో భారీ వర్షం కురుస్తుంది శుక్రవారం అర్ధరాత్రి నుండి మొదలుకొని ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వర్షాలు. వాగులు వంకలు నిండి ఎరులై పారుతున్నాయి కొన్ని గ్రామాలలో ఊర్లకు వెళ్లే మట్టి రోడ్లతో సహా మధ్యలోకి తీగిపోతున్నాయి గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బండరుపల్లి దగ్గర ఉన్నటువంటి ఊక చెట్టు వాగు వర్షపు నీళ్లతో పొంగిపొర్లతు జిలకర సంతరించుకుంది. వర్షాలు కురడంతో మల్లెల పాపయ కుంటలో వర్షపు నీళ్ళు రావడంతో గ్రామాము లోని యువకులు చేపలు పట్టేందుకు ఉత్సాహంగా వెళ్తున్నారు. భారీ వర్షం రావడంతో తెగిపడ్డా మట్టి రోడ్లను మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాసులు ఆర్ఐ శరత్. రెవెన్యూ బృందం కలిసి పరిశీలిస్తున్నారు.

**వర్షానికి పొంగిపొర్లుతున్న చంద్ర వాగు.**

**భారీ వర్షం పొంగిపొర్లుతున్న దుందుభి వాగు**

**మిడ్జిల్ మేజన్ న్యూస్ :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వాన పడటంతో చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి శనివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది దీంతో మండలంలోని దుందుభి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది మిడ్జిల్ వద్ద ముందు బీ నది పొంగిపొర్లడంతో వెలుగొమ్ముల గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది మిడ్జిల్ కి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి రావడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు భారీగా వర్షాలు పడిన ప్రతిసారి ఇదే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు మండిపడ్డారు ఇకనైనా దుందుభి వాగు పై బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# శని త్రయోదశి పురస్కరించుకొని వైభవంగా పూజలు





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రావణమాసం అమావాస్య ముందు శని త్రయోదశి పురస్కరించుకొని శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు వైభవంగా సామూహికంగా భక్తులు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ గోన బుద్ధారెడ్డి గోనెగన్నారెడ్డి కాలంనాటి అతి పురాతన ఆలయం లో వెలిసిన శనేశ్వర ఆలయం ఈ క్షేత్రమని, ఈక్షేత్రంలో శనీశ్వర స్వామివారిని దర్శించిన,పూజించిన, ఆరాధించిన విశేష పుణ్యఫలితం అందుతుందని అన్నారు. ఈ క్రోధినామ సంవత్సరంలో నవగ్రహాలలో శని రాజుగా వ్యవహరిస్తున్నాడని, ఈ సంవత్సరం శనీశ్వర స్వామికి పూజలు చేసిన వారికి స్వామివారి అనుగ్రహం శీఘ్రంగా ప్రాప్తిస్తుందని అన్నారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. భక్తులకు నీటి వసతి అన్న ప్రసాద వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీసభ్యులు, వీరశేకర్,ప్రభాకర్ చారి, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు,వేలది సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఏల జీవో. 81ను సవరణ చేయాలి

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వీఆర్ఏల వినతి



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలకు గత ప్రభుత్వం నష్టదాయకం కలిగించేటట్లు జీవో నెంబర్ 81 తెచ్చి నష్టం కలిగించేటట్లు చేశారని వీఆర్ఏలు అర్జున్ కుమార్, రాజశేఖర్, నరసింహ, నాగరాజు, కుమార్ లు శనివారం అమరచింత మండల పరిధిలోని సింగంపేట లో ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం తెచ్చిన వలన వీఆర్ఏలు ఒక నెల జీతం తీసుకోకుండా రిటర్మెంట్ అయ్యారని ఎమ్మెల్యేకు విన్నవించారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో వల్ల వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. నష్టపోయిన వీఆర్ఏల వారసులకు ఉపాధి అవకాశం కల్పించేటట్లు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వీఆర్ఏలు కోరారు.

## ముసురుకు కూలిన ఇంటి పైకప్పు, తప్పిన ప్రమాదం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని నంది వడ్డెమాన్ గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు శనివారం ఉదయం ఒకసారిగా ఇంటి గోడ, పైకప్పు కూలి కిందపడింది. బాధిత వృద్ధురాలు కుందేటి ఆశమ్మ, మనుమడు ఇంటి బయట ఉండడంతో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు. నిరుపేద అయిన వృద్ధురాలు ఇల్లు కూలి నిరాశ్రయులు కావడంతో గ్రామానికి చెందిన రాజేష్ శెట్టి, విష్ణువర్తన్ రెడ్డిలు తమవంతుగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి వారికి అన్ని విదాల అండగా ఉండి అవసరమైన నిత్య అవసర వస్తువులు ఇప్పించడంతో పాటు తహసీల్దారు శ్రీరాములుకు సమాచారం ఇచ్చి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించి అదుకోవాలని కోరారు. అలాగే ముసురు వర్గాలకు ఇండ్లు కూలిన పేదలందరికీ వెంటనే ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఎజాస్ అలీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఎజాస్ అలీ తెలిపారు. శనివారం నిరంతరంగా కురుస్తున్న వర్షానికి లెక్కచేయకుండా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు, 14వ వార్డు గాంధీనగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, శిథిలావస్థలో కొన్ని ఇండ్లు ఉన్నాయని కాలనీవాసులు వెల్ఫేర్ అసోసియేషన్ దృష్టికి తీసుకొచ్చారు, సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు, గాంధీనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉండి పాటపడతానని ఎజాస్ అలీ పేర్కొన్నారు, ఆయన వెంట మహమ్మద్ సుల్తాన్, నాగరాజు, యాదయ్య, యాదమ్మ, అలివేల, గాంధీనగర్ కాలనీ వాసులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణులకు తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణ లకు దేవస్థానం యందు సమూస్థి స్థానం 1330 దేవాలయాల నందు సంసుచిత స్థానం కల్పించినందుకు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు 25వేల జీవన భృతి ఇస్తూ నాడు దేవాలయాలలో నాయి బ్రాహ్మణులకు మొదటి నుంచి టిడిపి గవర్నమెంట్ నాయి బ్రాహ్మణులను గుర్తిస్తుంది అదే ఇంప్లిమేషన్ తెలంగాణ రాష్ట్రంలో కూడా నాయి బ్రాహ్మణులకు మంచి సముస్థి సానం కల్పించాలని నా అఖిలభారత నాయి బ్రాహ్మణ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రచార కార్యదర్శి గోలి శ్రీకాంత్ మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు కల్పించినట్లు మన రాష్ట్రంలో కూడా కల్పించాలని శ్రీకాంత్ చెప్పడం జరిగిందిఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగ ప్రాధాన్యతలను ధైర్యంగా చెప్పాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రజలజీవన విధానంలో ముఖ్యపాత్రను పోషిస్తున్న రాజ్యాంగ ప్రాదాన్యతలను విద్యార్థి దశ నుంచే అవగాహన చేసుకొని ధైర్యంగా చెప్పాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు, జిల్లా న్యాయ సేవా అదికార సంస్థ కార్యదర్శి జిల్లా న్యాయమూర్తి జి. సబితలు అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండని బాలిక అంగీకారంతోనే లైంగిక చర్యకు పాల్పడిన వ్యక్తిని చట్టం శిక్షిస్తుందని వారు అన్నారు. చట్టం బాదిత బాలిక మానసిక, శారీరకంగా ఎదగపోవడం ద్వారా తాను తీసుకుంటున్న నిర్ణయం సరైన కాదా అనే అవగాహన లేదని చట్టం భావించి బాధిత రాలిని విక్టిమ్ సంబంధిత నిందితుడికి చట్టం శిక్ష వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, న్యాయవాదులు మదుసూదన్ రెడ్డి, శ్యాంప్రసాద్ రావు, కేశవ్ రెడ్డి, రాజు, కళాశాల ప్రిన్సిపాల్ రాములు, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనం వ్ గౌడ్, కాలేజీ లీగల్ సెల్ అడ్వైజర్ పూర్ణిమ, ఆమర్ నారాయణ చౌదరి, నందు యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అది ఆంజనేయ స్వామి జల్లి బిందె ఉత్సవం





**కోయిలకొండ మేజర్ న్యూస్:** శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆది ఆంజనేయ స్వామికి జల్ది బిందె ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వామి వారిని పల్లకి సేవలో కూర్చోబెట్టి సమీపంలో ఉన్న జా లన్ ఖాన్ బావి దగ్గరికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, జల్ది బిందెను పూజారి గురు రాజా తలపై పెట్టుకుని భాజా భజంత్రీల మధ్య భక్తి పాటలతో ఆంజనేయ స్వామి దగ్గరికి తీసుకువెళ్లి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు మండల కేంద్రానికి చెందిన మెడికల్ సుదర్శన్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆది ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే పర్నికా రెడ్డి దర్శించుకున్నారు. ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారులు రాఘవేంద్రరావు, రఘు రామాచారి, ప్రవీణ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, నాయకులు రామస్వామి, జగన్ గౌడ్ , రాజు నాయక్, నాగరాజ్. గౌస్, మనోజ్ ,విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తీగలప్ప కట్ట వినాయక ఉత్సవ కమిటీ యూత్ కు 25.వేల రూపాయలు విరాలము ఆందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తీగలప్ప కట్ట యువజన సంఘం వినాయక ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు అందరూ కలిసి కోన రాజశేఖర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి తీగల ప్రకట దగ్గర ఏర్పాటు చేసుకున్నటువంటి వినాయక మండపం దగ్గర సౌండ్ బాక్స్ శాశ్వతంగా ఏర్పాటు చేయుటకు తీగలపుకట్ట యువజన సంఘం యువకులు అడగగా కొనరాజు శేఖర్. వెంటనే స్పందించి దేవరకద్ర పట్టణంలో తీగలప్ప కట్ట దగ్గర ఏర్పాటు చేసే వినాయకుడు చాలా పెద్దవినాయకులు కాబట్టి మీరందరూ కూడా భక్తిశ్రద్ధలతో దేవుడికి సంబంధించిన పాటలు వేయాలి మరియు అక్కడ చేసే కార్యక్రమాలు దైవభక్తితో కూడుకున్న అంశాలు తప్ప సినిమా పాటలు కానీ వేరే ఇతరత్రా డీజే పాటలు వెయ్యకుండా దేవరకద్ర మండలం మొత్తానికి కూడా ఆదర్శవంతంగా నిలిచేటట్టు వినాయకుడిని తీసేటప్పుడు భక్తి పాటలతో భజన బృందంతో . మహిళల బతుకమ్మలతో భక్తికి సంబంధించిన కోలాటం మరియు భక్తికి సంబంధించిన కార్యక్రమాలు.చేయాలని అందరికీ ఆదర్శంగా నిలుస్తామని చెప్పడం జరిగింది ఇందుకుగాను కొన రాజశేఖర్ వెంటనే సౌండ్ బాక్స్ తెచ్చుకునేందుకు గాను 25000.వేల రూపాయల చెక్కును తక్షణమే వారికి అందించడం జరిగింది. తీగలపు కట్ట కమిటీ సభ్యులు యువకులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో రాజమూర్ గ్రామ పెద్దలు దేవరకద్ర తీగలప్ప కట్ట వినాయక కమిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దు

### - అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలో బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచాయని వాటి లాగే తెలంగాణ ప్రభుత్వం కూడా కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని, ఈ విషయాన్ని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా ప్రకటించి అన్ని కులాలకు న్యాయం చేస్తానని చెప్పారని కానీ దాన్ని అమలు పరచకుండా ఎన్నికలకు పోతే చాలా వ్యతిరేకత వస్తుందని, కులగణన చేసే సమయం నెలన్నర కూడా పట్టదని కనుక వెంటనే కులగణన చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయని దానిలో అధికార పార్టీ సభ్యులే ఎక్కువగా ఉన్నారని ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో ఒకే వర్గానికి మేలు జరిగిందనే వాదన ఉందని కనుక ఎక్కువ శాతం ఉన్న వారికి తక్కువ సీట్లు వస్తున్నాయని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో 10 సీట్లు ఏకంగా అగ్రవర్ణాలకే చెందాయని రెండు రిజర్వు ఎస్సీలకు ఉన్నాయని , మిగతా కులాలకు వర్గాలకు నిరాశే ఎదురయిందని కనుక జిల్లా పరిషత్ నుండి ఎంపీపీ, జడ్పి.టి.సి, మున్సిపల్ చైర్మన్ లు అధిక శాతం కింది స్థాయి వారికి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్, రాములు పాల్గొన్నారు.

## పదవి వరమణ శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మదనాపురం (కొత్తకోట ) ,మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల కేంద్రంలో పామాపురం గ్రామంలో గ్రామ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మున్నూరు శేఖర్ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని శేఖర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విద్య అనేది వ్యాపారం కాదు సేవగా భావించి గ్రామీణ విద్యార్థులకు విద్యా బోధనలను చేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా మంచి పని చేసే వాళ్లను, మంచి మనుషులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని దాంట్లో భాగంగానే ఈ కార్యక్రమానికి హాజరయ్యానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, సాక బాల నారాయణ, మేస్త్రి శ్రీనివాసులు, ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి ట్రాఫిక్ అంశాలపై స్పెషల్ డ్రైవ్ : ఎస్పీ



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం జిల్లా పరిధిలోని బ్లూ కోర్ట్స్ పోలీసులకు హెల్మెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సై వెంకటేశ్వర్లు, బ్లూ కోట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి : ఎస్పీ

**నారాయణపేట మేజర్ న్యూస్:** గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చే నెల 7వ తేదీన ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకునే విధంగా చూడాలని తెలిపారు. జిల్లా పరిధిలో డయల్ 100 కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్ లాల్, దస్రు నాయక్ చంద్రశేఖర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమా మహేశ్వర పుణ్య క్షేత్రాన్ని శనివారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు వచ్చేటటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని రకాలుగా భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, మరికొద్ది రోజుల్లోనే నూతన దేవస్థాన పాలకమండలి ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తులకు సౌకర్యాలు కల్పించే విధంగా తమ వంతుగా ప్రభుత్వం తరపున అన్ని రకాల అభివృద్ధి పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాబోయే ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి ,రామనాథం, లచ్చు నాయక్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

## వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలి

### - ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు



**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ పరిస్థితిని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు పరిశీలించడం జరిగింది. శనివారం ఈమెరకు బాలా నగర్ ఎస్సై తిరుపాజి ఆధ్వర్యంలో స్టాపర్స్ పనితీరు, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిషనల్ ఎస్పీకి వివరించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం జరిగే సంత రోజు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని, ఆరోజు ట్రాఫిక్ కానిస్టేబుల్ ను, స్థానిక పోలీసులను అందుబాటులో ఉంచి ట్రాఫిక్ లో క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి 50, వేల విరాళం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న అయ్యవారి పల్లి తండాలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి 50 వేల విరాళం వాగ్య నాయక్, సళ్యమ్మ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తండాలో ఉన్న దేవాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆంజనేయ స్వామి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, చంద్ర నాయక్ ,రాజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చందు నాయక్, వాల్యా నాయక్ ,తుకారం తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల నిర్వాహకుల స్వార్థం, ప్రజల మనుగడను దుర్భరంగా మారుస్తున్న వైనం

### - కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పలు రసాయన పరిశ్రమల నిర్వాహకుల స్వార్థం.. సమీప నివాస ప్రాంతాల్లోని ప్రజల మనుగడను దుర్భరంగా మారుస్తోందని... పీల్చడానికి మంచి గాలి, సురక్షిత తాగునీరు.. ప్రశాంత వాతావరణం కనుమరుగవు తోందని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వానలకు వాగులు, వంకలు అలుగు పారుతున్నాయి. ఇదే అదునుగా భావించిన పోలేపల్లి సెజ్ లోని పలు పరిశ్రమల యాజమాన్యాలు నిల్వ ఉంచిన కాలుష్యాన్ని ఆ వర్షపు నీటిలో వదిలేస్తూ చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. పరిశ్రమల నిర్వాహకులు.. వ్యర్థాల శుద్ధి ఖర్చును తగ్గించుకునేందుకు వర్షాలను ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వెలువడే వ్యర్థాల్ని నిల్వ చేస్తూ వానలు పడ్డప్పుడు ఆ నీటిలో వదిలేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పరిశ్రమలు రసాయన వ్యర్థాల్ని ఇటీవల వానల సమయంలో బయటకు వదిలిపెట్టాయని.. దీంతో ఈ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామ శివారులో గల పోలేపల్లి సెజ్ లోని అమ్ నెల్ పరిశ్రమ యాజమాన్యం వర్షపు నీటిలో కాలుష్యాన్ని వదిలేయడంతో వర్షపు నీరు కాలుష్య నీరుగా మారుతోందన్నారు. శనివారం రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశ్రమలు వదులుతున్న కాలుష్య ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అనంతరం పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేశారు. వర్షం పడితే చాలు పలు పరిశ్రమల నిర్వాహకులు కాలుష్యాన్ని వర్షపు నీటిలో కలుపుతున్నా.. సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కత్తెర కృష్ణయ్య యాదవ్ వెంట రాజపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, గోనెల రమేష్, వనపర్తి రమణ, గోపీనాథ్ నాయక్, చెన్నవెల్లి శివకుమార్ రెడ్డి, కాంత్ రెడ్డి, గుండ్లపొట్లపల్లి శివ, పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట మేజర్ న్యూస్:** రానున్న 72 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో నారాయణపేట కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 9154283914 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

## పేట డిపోలో ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట డిపో యందు జూలై నెలలో అత్యంత ప్రతిభ కనబరిచిన కండక్టర్లకు డ్రైవర్లకు ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఆర్ ఎం లక్ష్మీ ధర్మ ముఖ్యఅతిథిగా హాజరైనారు వారు మాట్లాడుతూ డ్రైవర్లు కండక్టర్లు ఇద్దరూ కలిసి పనిచేయాలని ప్రతి ట్రిప్పు యందు లక్షే లక్ష్యంలో భాగంగా అదనపు అమౌంట్ కొరకు ప్రయత్నం చేయాలని సూచించారు కండక్టర్లు తప్పనిసరిగా విజిల్ వాడాలని ప్రతి స్టేజి వద్ద శౌట్ మరియు లోడ్ చేసి ప్రయాణికులకు బస్సు రూటు వివరాలు తెలియజేయాలని సూచించారు. మహాలక్ష్మి ప్రయాణికులు టికెట్ ప్రయాణికులకు తేడా లేకుండా చూడాలని కోరారు డ్రైవర్ కండక్టర్లు మంచిగా పని చేసి డిపోను రీజియన్ లో మొదటి స్థానంలో నిలపాలని కోరారు. డిఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సమయం ప్రకారం డ్యూటీకి హాజరై ప్రతి సర్వీసులు కూడా అత్యధిక ఆదాయం తేవడానికి ప్రయత్నం చేయాలని డిపోను రీజన్లో మొదటి స్థానం కొరకు ప్రయత్నం చేయాలని కోరారు అనంతరం అవార్డులు సాధించిన డ్రైవర్ కండక్టర్లకు ప్రగతి చక్రం అవార్డ్స్ ఆర్ఎంఓ చే అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అలివేలమ్మ, మెకానికల్ ఇన్చార్జ్ చంద్ర నాయక్ , ఆఫీసు సూపరిండెంట్ పి నరేందర్ అవార్డు గ్రహీతలు సూపర్వైజర్ లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించే అన్ని ప్రదేశాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలని తెలియజేశారు. విపత్తుల కాలంలో ప్రజలకు సేవలందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజాహితార్థం పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఆయుర్వేద వైద్యంలో అత్యుత్తమ చికిత్సలు : జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆయుర్వేద వైద్యంలో అత్యుత్తమైన చికిత్సలు ఉన్నాయని నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ అన్నారు. మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ లో శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆయుర్వేద డిస్పెన్సరీలో నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ వయో వృద్ధులకు క్యాంపు నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు, 70 కు పైగా వృద్ధులు పాల్గొని వైద్య సేవలు పొందారని తెలిపారు, విద్యాపంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను ఆయుర్వేద మందులతో నివారించవచ్చని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య బృందం సీనియర్ డాక్టర్ గాయత్రి, డాక్టర్ శ్రీదేవి, ఫార్మసిస్ట్ లు నర్మద బిచ్యానాయక్, స్థానిక మాజీ విద్యాకమిటీ చైర్మన్ బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ విరమణ





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న నారాయణ పదవి విరమణ సందర్భంగా శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం సభ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన నారాయణ దంపతులకు ఎంపీఓ, ఎంపీడీవో ,కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని విరమణ దంపతులకు సన్మానించి మాట్లాడారు ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ సహజమని వారు చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే కు నారాయణ దంపతులు, ఎంపీడీవో శాలువాతో సన్మానించి పూల మొక్కను అందించారు. ఎంపీడీవో జానయ్య,ఎంపీఓ విజయలక్ష్మీ, ఎపీఓ చంద్రశేఖర్, సినియార్ అసిస్టెంట్ లక్ష్మణరావు,పంచాయతీ కార్యదర్శులు, టిఎలు, ఫిల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది కృష్ణ,సుధీర్,బాలు, గంగమ్మ పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెక్పోస్టు లో అబ్కారి శాఖ హెడ్ కానిస్టేబుల్ గా జి.పవన్ కుమార్ విధులు నిర్వహిస్తుండగా శనివారం పదవి విరమణ సందర్భంగా సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. పవన్ కుమార్ దంపతులను ఎక్సైజ్ అధికారులు వీడ్కోలు పలుకి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అబ్కారీ శాఖ హెడ్ కానిస్టేబుల్ గా 33 సంవత్సరాలు అంకితభావంతో ఆయన చేసిన సేవలను ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి, అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, శ్రావణ ,సుబ్రహ్మణ్యం ,కే శంకర్ , సిబ్బంది ఆంజనేయులు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సబార్డినేటర్ గా విధులను నిర్వహిస్తున్న సి. యాదయ్యకు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి రాహుల్. వైద్య సిబ్బంది తో కలిసి ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమాన్ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వైద్య అధికారి రాహుల్ మాట్లాడుతూ యాదయ్య పి హెచ్ సి లో సబార్డినేటర్ గా విధుల్లో చేరి ప్రజలకు చేసిన ఆరోగ్య సేవలను మరిచి పోలేనివి అన్నారు వైద్య సిబ్బందితోను ప్రజల తొను మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు మాతోపాటు ఉంటూ నేడు పదవి రమణ పొందడం మాకు చాలా బాధగా ఉందని తెలిపారు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని యాదయ్య ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల పాటు జీవించాలని వైద్య అధికారి ఆకాంక్షించారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో డిపిఎమ్ఓ శ్రీనివాసులు. ఎంపీ హెచ్ ఓ. విజయేందర్. హెల్త్ సూపర్వైజర్. సలోమీ. ఎల్డిసి కంప్యూటర్. శ్రీనివాసులు. డీఈఓ ప్రవీణ్ కుమార్. ల్యాబ్ టెక్నీషియన్. మునేశ్వరి. ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటి నడిమి మస్జిద్ ఏరియాకు కి చెందిన ఎండి ఇస్మాయిల్ వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటి లో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ శనివారం తన పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా వారికి పెబ్బేరు మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు..పట్టణానికి చెందిన ఇస్మాయిల్ మొదట అయిజ మేజర్ పంచాయితీలో పారుగు సేవల ఉద్యోగి గా తన సేవలు అందిస్తూ 2016 లో మునిసిపల్ రెగ్యులర్ ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టారు. తదుపరి డిప్యూటేశన్ ద్వారా వడ్డేపల్లి మున్సిపాలిటీకి వెళ్లి అక్కడ సంవత్సర కాలం తన సేవలు అందిస్తూ బదిలీ పై పెబ్బేరు మున్సిపాలిటీకి వెళ్లి అక్కడ రెండున్నర సంవత్సరాలు తనదైన శైలిలో సేవలు చేశారు. ఆ తర్వాత గద్వాల మున్సిపాలిటీకి డీప్యూటేశన్ పై వచ్చి అది పూర్తి చేసుకుని తిరిగి పెబ్బేరు మున్సిపాలిటీకి వచ్చి తన సేవలు అందిస్తూ శనివారము పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా అయిజ మునిసిపల్ సిబ్బంది పెబ్బేరు కు వెళ్లి ఇస్మాయిల్ కి శాలువాలు మరియు పూల మాలలతో సత్కరించి వారితో తమకున్న అనుభవాల్ని నెమరువేసుకుని ఆనందించారు.

# అన్నమో రామచంద్ర అంటున్న అర్చకులు

**- దేవదాయశాఖలో మూడు నెలలకు ఒక సారి ఒక నెల వేతనం మాత్రమే!**

**- మళ్లీ రెండు నెలల వేతనాలు పెండింగు**

**- ఒకే శాఖ ఒకే వేతన విదానం తీసుకొరావడంతోనే సమస్యకు పరిష్కారం అంటున్న అర్చక సంఘాలు**

**- ప్రభుత్వం సానులకూంగా ఉన్నా ఒకరిద్దరు అధికారులతో ఇబ్బందులు పడుతున్న అర్చకులు**





**అలంపూర్ మేజర్ న్యూస్:** దేవదాయ శాఖ ఏర్పాటు అయిన నాటి నుండి ఈ వ్యవస్తకు పునాదులైన అర్చక ఉద్యోగులకు చెల్లించే నెలసరి వేతనాలు తీరని సమస్యగా మారాయి. అర్చక ఉద్యోగులకు ఏనాడు వేతన విధానం సక్రమంగా లేదని అర్చకులు %ఽ% ఉద్యోగులు వాపోతున్నారు. భగవంతుడికి భక్తులకు అనుసంధాన కర్తగా సేవలు చేస్తూ దేవదాయశాఖ ద్వారా ప్రభుత్వానికి ఆధాయాన్ని సమకూరుస్తున్న అర్చక ఉద్యోగుల ప్రతీ నెల వేతనాలు సక్రమంగా రాకపోవడంతో వారు అన్నమోరాచమంద్రా అనే పరిస్థితి ఎదురైంది. శనివారం రోజు హైదరాబాదులోని సెక్రటేరియట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర అర్చకులు, మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేసిన అనంతరం, రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డివిఆర్ శర్మ మరియు ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మలు మాట్లాడుతూ పూర్వం దేవదాయశాఖ చట్టం ద్వారా వచ్చే ఆదాయదన్ని మూడు బాగాలు చేశారు. ఒక బాగం దేవలయ నిర్వహణ, రెండవ బాగం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, మూడవ బాగం ఆలయంలో పని చేసే అర్చక ఉద్యోగుల వేతనాలు కోసం. ఈ విధానంతో అర్చక ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విధానాన్ని సరిచేయాలని, అర్చక ఉద్యోగులకు ప్రభుత్వ పరమైన వేతనాలు ఇవ్వలాని రెండవ దశకంలో మొదలైన ఉధ్యమం 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో అర్చక ఉద్యోగులకు 65-ఏ ప్రకారం వేతనాలు ఇవ్వడానికి ముందడుగు వేశారు. అలాగే గ్రామాలలో పురాతన దేవలయాలు ఏదైతే ధూప, దీప, నైవేద్యాలకు దూరం అవుతున్నాయో వాటి సంక్షేమం కోసం 2007లో రూ.2500తో డీ.డీ.ఎన్.ఎస్ పథకం ప్రవేశం పెట్టారు. అర్చక ఉద్యోగుల వేతన విధానాన్ని సరి చేసే క్రమంలో వారు స్వర్గస్తులైనారు. దీంతో అప్పట్లో పెండింగ్ పడింది. పేరుకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపే కానీ, పీఆరీ రావాలన్న, డీఏ రవాలన్నా అందులో మళ్లి ఆలయ ఆధాయంలో 33 శాతం దాటరాదనే నిబంధనలు కొర్రి పెట్టడంతో అర్చక ఉద్యోగులకు పీఆర్సీలు, డీఏలు సరీగా అందక పోయేది. ఈ పరిస్థితిని సరిచేయాలని ఉధ్యమ కాలంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కు అర్చక ఉధ్యోగసంఘాలు విన్నవించడంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పలుమార్లు దేవలయ ఆర్జిత సేవలు, దర్నాలు, నిరసనల తరువాత 2017 డిసెంబర్ లో జీవో నెంబర్ 577ను అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. దేవదాయశాఖకు 686 కాంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నాయో ఆయా ఆలయాల్లో పని చేస్తున్న 5625 మందికి గాను 577 పద్దు కింద గ్రాంట్ ఇన్ ఏయిడ్ వేతనాలు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది.

● జీఓ నెం 18 ప్రకారం ఆరు ఆలయాల్లో రాష్ట్రంలోని ప్రధాన దేవలయాలయాలైన వేములవాడ, యాదగిరి, కొండగట్టు, భద్రచలం, కొమరవెల్లి, బాసర ఇలా ఆరు ఆలయాలుకు పని చేసే అర్చక ఉద్యోగులకు జీవో నెం18 ప్రకారం ఆర్చక ఉద్యోగులు పొందుతున బేసిక్-పే పైన 50 శాతం ఫిన్షన్ సౌకర్యం ఉంది. అలాగే ఈ.ఏ.ఎఫ్ ద్వారా ఏదైతే దేవదాయశాఖ సహాయ కమీషనర్, డిసీ, రాష్ట్ర కమీషనర్ కార్యలయంలో పని చేస్తున్న స్వీపర్ నుండి కమీషనర్ దాకా అందరికి ట్రెజరీ వేతనాలు పొందుతున్నారు. వీరందరికీ 14 శాతం ఎండోమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఫండ్ కింద దేవాలయాలే వేతనాలు చెల్లిస్తున్నాయి. కానీ అదే ఆలయాలలో కష్టపడి ఆదాయం సమకూర్చి పెడుతున్న అర్చక ఉద్యోగులకు మాత్రం 1వ తేదిన వేతనం, ప్రభుత్వ పరంగా వస్తున్నటువంటి పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు హెల్త్ కార్డు ఫెన్షన్ ఇలాంటి ఉపయోగాలు ఉన్నప్పటికి ఇవ్వడం లేదు. దేవదాయశాఖకు ఆదాయ మార్గాలు సమకూరుస్తున్న అర్చక, ఉద్యోగులకు మాత్రం కొంత మందికి గ్రాంట్ ఇన్ ఏయిడ్ వేతనాలు ఇస్తున్నారు.

***వేతనాలు సక్రమంగా ఇచ్చిందే లేదు..*** ఏ నెల వేతనం ఆ నెలలో తీసుకోవడం అనేది మాత్రం నేటి దాక జరగలేదు. ప్రస్తుతం 60 రోజులు గడుస్తున్నా వేతనాలు మాత్ర రాలేదు. అర్చక ఉద్యోగులందరికీ ఎప్పుడైతే గౌరవ ప్రధమైన వేతనం 2015లో వచ్చిందో ఆ నాటి నుండి అవసరార్థం హౌజింగ్ లోన్, మెడికల్, వేహికిల్లోన్, పర్సనల్‌లోన్‌లు తీసుకున్నారు. అయితే సమయానికి వేతనం రాక పోవడంతో అవన్ని కూడా బౌన్స్ అయి సివిల్ స్కోల్ పడిపోతుంది. కొత్తగా ఎవరైన బ్యాంకులకు వెళ్లి అవసరాల నిమిత్తం రుణాలు తీసుకుందామంటే మీ వేతనాలే రెగ్యులర్ గా రావు కదా ? మీరు ఎలా చెల్లిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో అర్చకులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. 5625 మందికి అములు చేయాల్సిన జీవో కూడా కేవలం 5 విడతలలో 3326 మందికి మాత్రమే అమలు చేశారు. ఆనాటి వరకు ఏదైతే జీవో 121 ప్రరకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భోత్సవం వరకు ఎవరైతే దేవదాయ శాఖలో తాత్కాలిక, కన్సాల్డేటెడ్ ప్రకారం పని చేస్తున్నారో..వారందిరిని కూడా రెగ్యూలరైజ్ చేయమని చెపుతు అప్పటి తెలంగాణ ప్రభుత్వం జీవో 121 రిలీజ్ చేయడం జరిగింది. కానీ ఫెన్షన్ తీసుకునే ఆరు ప్రధాన ఆలయాలు (డీసీ క్యాడర్) ఇప్పుడు గ్రాంట్ ఇన్ ఏయిడ్ పొందుతున్న అర్చక ఉద్యోగులు అందరు కలిస్తే కూడా 6525 మంది కాలేదు. ఇప్పటికీ చాలా మంది అర్చక, ఉద్యోగులు రూ.1500, రూ.2వేలు, 3వేలకు చాలీ చాలనీ వేతనాలతో ఆలయాల్లో పని చేస్తున్నారు. వారికి కనీస వేతనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాల కాలంగా కొందరు ఇప్పటికి సరైన వేతనాలు లేక పని చేస్తున్నారు. వారి జీవితాలు మరీ దుర్లబంగా ఉన్నాయి. జీవో 577లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగానే 1వ తేదీనే వేతనం ఇవ్వాలని చెప్పి ఆ జీవోలో ఉన్నప్పటికీ కూడా నాటి నుండి నేటి దాక ఏ ఒక్క నెల కూడా 1వ తేదిన జీతాలు తీసుకున్న పరిస్థితితి లేదు.

***ఒకే శాఖ ఒకే వేతన విధానం రావాలి..*** ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం అర్చక ఉద్యోగుల పైన సానుకూలంగా ఉన్నప్పటికీ ఒకరిద్దరి అధికారుల స్వార్థ పూరిత నిర్ణయాల వల్ల ఈ సమస్య ఎదర్కోవడం జరుగుతుంది ఒకే శాఖ ఒకే వేతన విధానం ఉండాలి అని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వీ,ఆర్ శర్మ , ప్రధాన కార్యదర్శి డి. ఆనంద్ శర్మలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేవదాయశాఖకు ఆదాయం సమకూరుస్తూ, భక్తులకు సేవ చేస్తూ అర్చక ఉద్యోగులు సంపాదిస్తున్న డబ్బులతో దేవదాయశాఖ హెడ్ ఆఫీస్ లో పని చేస్తున్న సిబ్బంది అధికారులు వేతనాలు తీసుకుంటున్నారున్నారు. దేవదాయశాఖకు డబ్బులు సంపాదించి పెడుతున్న అర్చకులు ఉద్యోగులు మాత్రం 60నుండి 70 రోజులు అవుతున్న నెల నెలా వేతనాలు రాకా "అన్నమో రామచంద్రా..!" అనే పరిస్థితి ఎదుర్కుంటున్నారు.

***ఈ సమస్యకు పరిష్కారం ఒక్కటే!*** అర్చక ఉద్యోగులకు కూడా ఈ. ఏ.ఎఫ్ ద్వారా వేతానాలు అందించాలి. ఒక్కటే శాఖ ఒక్కటే వేతన విధానం ఉండాలి. అప్పుడే సమస్య కు పరిష్కారం లభిస్తుంది అనీ డీవీఆర్ శర్మ , ఆనంద్ శర్మలు స్పష్టం చేశారు. *దేవుడు వరమిచ్చినా....!* రాష్ట్ర ప్రభుత్వం దేవదాయశాఖ మంత్రి అర్చక ఉద్యోగులపట్ల చాలా సానుకూలంగా ఉన్నారు. అధికారులు కూడా సమన్వయంగా అర్చకుల ఉద్యోగుల పట్ల సమన్వయంగా పని చేస్తే ఈ సమస్య పరిష్కారం కావడం పెద్ద కష్టమేమి కాదు. అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసి అర్చకుల జీవితాలో, ఉద్యోగుల జీవితాల్లో సంతోషం నింపి వారి సేవలు ఇంకా సమాజ శ్రేయస్సుకు, భగవత్ శ్రేయస్సుకు దేవదాయశాఖ అభివృద్ధికి పాటు పడేలా చేయాలి. 36 శాతం ఇప్పుడు మనం ట్యాక్స్ కడుతున్నాం ఇందులో 14 శాతం ఈఏఎఫ్, 15 శాతం గ్రాంట్ ఇన్ ఏయిడ్, 1.5 అర్చక వెల్ఫేర్ ఫండ్, 3.2 శాతం కామన్ గుడ్ ఫండ్, 0.5 ఆడిట్ ఫీజు కడుతున్నారు. అవసరమైతే దీనికి మరో 5 శాతం తీసుకోనైనా అర్చక ఉద్యోగులకు ఈఏఎఫ్ ద్వరా వేతనాలు చెల్లించాలిని , ప్రస్తునికి 1వ తేది వేతనాలు వచ్చే విధంగా చూడాలని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డీవీఆర్ శర్మ %ఽ% ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ విజ్ఞప్తి చేశారు.

## మేఘన్న చేయూత.!



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన వడ్డే చంద్రయ్య నిన్న తేది శుక్రవారం రాత్రి తన పాత మట్టిఇంటిలో నిద్రిస్తుండగా అకాల వర్షం కురువడంతో ఇంటిపైకప్పు కూలి మీద పడడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో పోస్టుమార్టం కోసం వచ్చిన ఆయన మృతుదేహాన్ని మార్చురీలో చూసి నివాళులు అర్పించి ఆయన కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పి ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి స్వయంగా మృతుడి కుమారుడు వడ్డే రాముడు కి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంఎల్ఏ తో పాటుగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , తాటిపాముల కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలుగు రాములు , బొజ్జవేంకన్న ,వివిధ మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని ఎంఎల్ఏ హామీ ఇవ్వడం జరిగింది.

## వర్షాలతో జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి - మాజీ ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్



**వనపర్తి రూరల్ , మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లావ్యాప్తంగా గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో వనపర్తి జిల్లా , మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా మాజీ ఉపసర్పంచులు సంఘం అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో పాతగోడలు, పాత మిద్దెలు కుంగిపోయే ప్రమాదం ఉందని , విద్యుత్ స్తంభాల వద్ద ముఖ్యంగా రైతుల మోటర్ స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యవసర అప్రమత్తతగా ఉండాలని కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు సిబ్బందికి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఈ క్రింది హెల్ప్ లైన్ నెంబర్లుకు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు. 9182506144, 9705218820, 834148879, 9505669595. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - పట్టణ ఎస్ఐ జయన్న



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో మూడు, నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని వనపర్తి పట్టణ ఎస్సై జయన్న ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విషయంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రత్యేకంగా రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావం తులు, ప్రజలను చైతన్యం చేసి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అల్లంపూర్ ఎస్సై ఏ .నాగరాజు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఎడతెరపిలేని వర్షం కారణంగా అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే గ్రామాలలోని లోతట్టు ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు అన్నారు. గ్రామాలలో ఉండే ప్రజలు ఇళ్లలోనే ఉండి చెరువులు వంకలకు వెళ్లే వారికి గ్రామాలలో ఉన్న అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్సై నాగరాజు కోరారు.

## అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకూడదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితుల వస్తే తప్ప ఎవరు బయటకు రాకూడదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి సూచించారు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాలువలు ప్రవాహము పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అవసరమైతే 100కు కాల్ చేయాలని ఎస్ఐ హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు

## గద్వాల జిల్లా ప్రజలకు రెడ్ అలర్ట్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడమైనది. కావున ప్రజలు ఎవ్వరు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 9100901605 కి సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ వర్షాల తాకిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : తహసిల్దార్ రమేష్ రెడ్డి



**అమరచింత, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాగల రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశానుసారంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ రమేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. అమరచింత మండలంలోని గ్రామాల ప్రజలందరూ భారీ వర్షాల తాకిడికి ఆస్తి నష్టం, ప్రాణా నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మట్టి ఇండ్లలో నివసించే ప్రజలు ఆ ఇండ్లను ఖాళీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరవాస కేంద్రాలలో నివాసం ఉండాలని తహసిల్దార్ సూచించారు. అమరచింత పట్టణంలో ప్రత్యేక అత్యవసర సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అమరచింత మున్సిపాలిటీ లోని అత్యవసర సేవ సహాయక కేంద్రం ఫోన్ నెంబర్లు 9963126840, 96422953317 లకు ఫోన్ చేయవలసిందిగా కోరారు.

## జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై బి. సురేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి. సురేష్ హెచ్చరించారు. నది తీరా పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సురేష్ సూచించారు. శనివారం ఎస్సై సురేష్ జూరాల ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటికి చెరువులు, కుంటలు తెగిపోయే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఏదైనా ఆస్తి నష్టం, ప్రాణనాష్టం జరిగినట్లయితే తక్షణమే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సేవలందించుటకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని సురేష్ తెలిపారు.

## మఖ్తల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి 3 రోజుల వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లలు, రైతులు, వయో వృద్దులు జాగ్రత్తలు పాటించాలి. కరెంట్ స్తంభాలను, తెగి పడిన కరెంటు వైర్లను తాకకూడదు. అలాగే అత్యవసరం అయితేనే తప్ప ప్రయాణాలు చెయ్యాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించండి. జిల్లా అధికారులతో కూడా మాట్లాడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించడం జరిగింది.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన సందర్భంగా ప్రజలు పేట నియోజక వర్గంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. చిన్న పిల్లలు, రైతులు, వయో వృద్దులు జాగ్రత్తలు పాటించాలని కరెంట్ స్తంభాలను, తెగి పడిన కరెంటు వైర్లను తాకకుండా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే అత్యవసరం అయితేనే ప్రయాణాలు చేయండి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించండి. జిల్లా అధికారులతో కూడా మాట్లాడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలందరు రాబోయే మూడు రోజులు తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలని కొరారు.

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ట్రాన్స్కో ఎఇ అప్పలనాయుడు

**లింగాల, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు గురికాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ట్రాన్స్కో ఏఈ అప్పల నాయుడు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం ముసురుతో కురుస్తున్న వర్షానికి తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదన్నారు. విద్యుత్‌లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, విద్యుత్‌లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెనిని సూచించారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన జేఎల్ఎం, ఏఎల్ఎం,ఎల్ఎం లకు గానీ లేదా నేరుగా తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. శనివారం మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలోని ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న దుందుభి వాగు ను సీఐ నాగార్జునతో కలిసి పరిశీలించారు, వాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు ఎవరు వెళ్లకుండా భారీ గేట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు, 24 గంటలు పోలీస్, రెవిన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది పహారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రజలు ఎవరు సాహసాలు చేయకూడదని సహకరించాలని కోరారు. ఆయన వెంట రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్ కేసి ప్రమీల



**చారకొండ, మేజర్‌న్యూస్:** వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగాగా ఉండాలని తహసీల్దార్ కేసీ ప్రమీల అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అన్నారు. వర్షాల వల్ల ఎమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అత్యవసర పనులుంటే తప్ప ప్రజలు బయటకు రావాలని అన్నారు. శిథలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండరాదని అన్నారు. వాగుల వద్ద నీటి ప్రవాహం ఉంటే వాగును దాటే ప్రయత్నం చేయకూడదని అదేవిధంగా విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్దకు వెళ్లకూడదని అన్నారు. ప్రజలు వర్షాలకు ఇబ్బందులు ఎదురైతే 8079201198, 9000121252 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తహసీల్దార్ కేసి ప్రమీల తెలిపారు.

## కాలువలు చెరువుల దగ్గరకి వెళ్ళకండి : పోలీసుల సూచన



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై నుండి నీళ్ల ప్రవాహం వెళుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాలువలు చెరువుల దగ్గరకి ఎవరు వెళ్లరాదని, అలుగులు పారుతున్న రోడ్ల పై చెరువుల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు. నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు షేర్నపల్లి వాగును పరిశీలించి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు అటు వెళ్ళరాదు అని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

## ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏడతేరపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ వారు చెప్పిన సమాచారం ప్రకారం రానున్న 24 గంటలలో రాష్ట్రములో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయని వారు హెచ్చరించడం జరిగింది. కావున నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరి ముఖ్యంగా చిన్న పిల్లలు, పెద్దలు, వృద్ధులు, బయటికి వెళ్లకుండా జాగ్రత్త పడాలని రైతున్నలు పొలంలో విద్యుత్ స్తంభాల దగ్గర తెగిన వైర్లతో అప్రమత్తంగా ఉండాలని కోరుతూ అదేవిదంగా లొతట్టు ప్రాంతాలు, వాగులు, నీటి ప్రవహక ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఒకరికొకరు సహాయంగా, సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## శేర్నపల్లి వాగుకు బిడ్జి మోక్షం ఇంకెప్పుడు...?

### - ఆవేదన వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** శేర్నపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు రాకపోకలు నిలిపోయాయి. జాజాపూర్ చెరువు అలుగు ప్రహించడంతో శేర్నపల్లి - జాజాపూర్ మధ్య గ్రామానికి వెళ్ళే బ్రిడ్జి పైనుండి వరద ఉధృతి కారణంగా పాఠశాల విద్యార్థులను, గ్రామ ప్రజలను యువకులు గ్రామం లోకి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. యువకులు ఒకరినొకరు చేతులు పట్టుకొని తాడు సహాయంతో ప్రమాదపు అంచునా వరద నుండి దాటించారు. ఇట్టి గ్రామానికి సంబంధించిన బ్రిడ్జి సమస్య చాలా సంవత్సరాల నుండి ఇలాగే ఉందని గ్రామం లో జిల్లా ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ బిడ్జీ సమస్యను ఎవరు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ఏదైనా అత్యవసరమైతే ఆసుపత్రికి తీసుకెళ్ళే అవకాశం లేదని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తంచేశారు.

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రానున్న 48 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08540-230201 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా అధికారిక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

## సంగంబండ రిజర్వాయర్ నాలుగు గేట్లు ఎత్తివేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన సంగంబండ రిజర్వాయర్ కు వరద పోటెత్తుతుంది. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి సంగంబండ రిజర్వాయర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో శనివారం అధికారులు నాలుగు గేట్లు ఎత్తి నీటిని దిగకు విడుదల చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడం వలన వాగు దగ్గరకు ఎవరు వెళ్లకూడదని నీటి పారుదల అధికారులు హెచ్చరించారు.

## డి.ఆర్.డి.ఏ. జిల్లా కార్యాలయం ఎదుట నిలిచిన వర్షపు నీరు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని సింగారం గేట్ దగ్గర ఉన్న డి.ఆర్.డి.ఏ. జిల్లా కార్యాలయానికి వెళ్ళే మార్గంలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కార్యాలయం లోనికి వెళ్ళేందుకు వీలులేకుండా దారిపొడవునా మార్గం కనిపించక వర్షం నీరు నిలిచిపోయింది. సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించాలని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ వర్షం నీరు ఎక్కడ పోవడానికి దారి లేక రోడ్డుపైకి వస్తూన్నాయని వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కౌకుంట్ల ఇస్రంపల్లి వాగును సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వల్ల, ఎక్కడికక్కడ వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. కౌకుంట్ల మండలం నుండి ఇస్రంపల్లి వెళ్లే రహదారిలో వాగు ఉప్పొంగి రహదారిపై ప్రవహిస్తుండడంతో, కౌకుంట్ల ఇస్రంపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా మహబూబ్ న గర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శైవే%శీ%ద్ర ప్రతాప్ సందర్శించి, రహదారి పై గుండా వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పాదచారులు గాని, ద్విచక్ర వాహనాలు గాని వరద నీటిలో రోడ్డు దాటకుండా కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. వరద తగ్గేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల తాసిల్దార్ ఎల్లయ్య, దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాస్ రావు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలి: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.శనివారం గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక సమస్యతో రుణమాఫీ కానీ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సమస్యను పరిష్కరిస్తారని ఎవరు అధైర్య పడవద్దు అని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చే విధంగా అధికారులు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి వాటి ఫలాలు వారికి అందే విధంగా కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న,వ్యవసాయ అధికారి పనిషా, పిసిసి సభ్యులు నరసింహారావు,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కేఎం.నారాయణ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పుల్లారెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు వాగులు వంకలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### - గుంతల మాయమైన రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు

### - రోడ్లు వేయాలని మొరపెట్టుకున్న ప్రజలు, కనికరించని అధికారులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** గత రెండు రోజుల నుండి ఏడతెరిపిలేని వర్షం పడుతున్నాడంతో గ్రామాలలో ప్రజలు గృహాల నుండి బయటకు రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల నుండి ప్రజల అవసరాల నిమిత్తం బయటకు రావాలంటే వాగులు వంకలతో వర్షపు నీరు నిండిపోవడంతో వాగులు దాటాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుంది. గ్రామాలలో ఉన్న రోడ్లన్నీ గుంతలమయం కావడంతో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయి ద్విచక్ర వాహనదారులకు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు నాన్న అవస్థలు పడుతూ తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి ఉన్న ప్రజలు రోడ్లు బాగు చేయాలని అనేకమార్లు అధికారులు స్థానిక ఎమ్మెల్యేలకు విన్నవించుకున్న ఎవరు కనికరించకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీటితో వంకలు వాగులలో నిండిపోయిన నీటి కాలువలతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొని తమ గమ్యస్థానానికి చేరుకుంటున్నారు. ప్రధానంగా ఆలంపూర్ నుండి పాసాపురం గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు గుంతల మయంగా తయారైంది. ఈ రోడ్డు అలంపూర్ నుండి కర్నూలుకు కాశీపురం గ్రామం మీదుగా అనేకమంది వాహనదారులు నిత్యం తమ పనుల కొరకు వెళుతుంటారు. రోడ్ అంతా గుంతల మయంగా తయారు కావడంతో ప్రధానంగా కాశీపురం నుండి అలంపూర్ కు విద్యార్థులు చదువుకోవడానికి అలాగే వృద్ధులు వికలాంగులు వైద్యం కొరకు ఆలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్న అనేక ఇబ్బందులను ఎదుర్కొని మండల కేంద్రంలోని తమ యొక్క అవసరాల నిమిత్తం చేరుకోవాల్సి వస్తుంది. ఈ రోడ్డును బాగు చేసి నూతన బిటి రోడ్డు వేసి మూడు గ్రామాలైన సింగవరం వన్, సింగవరం టు, కాశీపురం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

***పంట పొలాలలో నిలిచిపోయిన వర్షపు నీరు...*** రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు వేసిన పంట పొలాలలో వర్షపు నీరు నిలిచిపోవడంతో పంటలు మునిగిపోతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డిసిసిబిల బలోపేతానికి కృషి చేస్తా

### - డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డిసిసిబి ల బలోపేతానికి కృషి చేస్తానని డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కల్వకుర్తి డిసిసిబి బ్రాంచ్ ను సందర్శించారు, ఈ సందర్భంగా మేనేజర్ క్యాంపు సిబ్బంది, పిఎసిఎస్‌ల చైర్మన్లు, సీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు, మొదటిసారిగా కల్వకుర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా నూతన చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని బ్యాంక్ మేనేజర్, పిఎసిఎస్ చైర్మన్లు, సీఈవోలు పూలమాల శాలువాలతో సత్కరించారు, ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ గంజ వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్లు జనార్దన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గురువయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ రఘునాథ్ రెడ్డి, సీఈవోలు వెంకట్ రెడ్డి, విష్ణుమూర్తి, శ్రీనివాసులు, వెంకటయ్య, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, నవాబ్‌పేట
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757